10-12-2005 - Saturday



మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న ట్రస్ట్ సభ్యులు



ఆకలి మంటల్ని తీర్చుకుంటున్న విద్యార్థులు

# భిన్నత్వంలో ఏకత్వం...

# 'షరీఫ్' సేవాతత్వం!

## 46 వేల మంది చిన్నారుల ఆకలి మంటల్ని చల్లారుస్తున్న మొహిసిన్ షరీఫ్ ట్రస్ట్



ట్రస్ట్ అధ్యక్షుడు మొహిసిన్ షరీఫ్

**అతిథులకు అభ్యాగతులకే కాదు... సమాజంలో అవసరమైన వారందరికీ అన్నదానం చేయటం మొహిసిన్ షరీఫ్ ట్రస్ట్ లక్ష్యం. అందులో భాగంగానే ఉద్యాననగరిలోని బడి ఈడు పిల్లలందరికీ మధ్యాహ్నభోజన వసతి కల్పించి పదుగురి మన్ననలు పొందుతోంది ఆ సంస్థ. ట్రస్ట్ నిర్వాహకులు వ్యాపార రంగంలో నిష్ణాతులు. ఆర్జించిన సొమ్ములో కొంత అన్నదానానికి వెచ్చించటం వారి దానగుణానికి నిదర్శనం. పలువురికి ఆదర్శప్రాయం.**

బెంగుళూరు, డిసెంబరు 9 (న్యూస్‌టుడే) 'సొంత లాభం కొంత మానుకుని పొరుగు వాడికి సాయపడ వోయ్...' అన్న గురజాడ సూక్తుల్ని మనసా వాచా ఆచరిస్తూ నగరానికి చెందిన మొహిసిన్ షరీఫ్ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఏకంగా 46 వేల మంది విద్యార్థుల ఆకలి మంటల్ని తీరుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆరంభించడానికి మునుపే ట్రస్ట్ తనవంతుగా స్థానిక పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేయటం గమనార్హం. నగరానికి సమీపంలోని సాతనూరు తాలూకాకు చెందిన షరీఫ్ కుటుంబం వ్యాపారం నిమిత్తం నగరానికి చేరుకుంది. తమ తాత హయాంలోనే గ్రామానికి ఎవ్వరు వచ్చినా వారికి ఆతిథ్యం ఇచ్చే సంప్రదాయం ఆరంభమైందని మొహిసిన్ షరీఫ్ తెలిపారు. ఛారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన మధ్యాహ్న భోజన పథకం గురించి ఆయనిక్కడ న్యూస్‌టుడేతో మాట్లాడుతూ 'ఎలక్ట్రానిక్స్ నిర్మాణ రంగంలో స్థిరపడ్డాం. వ్యాపారంలో వచ్చే లాభంలో సమాజంలో పేదలను తమ వంతుగా

...ర్థులకు విస్తరించాలనే ఆలోచన ఉంది. భగవంతుడు ఏ మేరకు సహకరిస్తాడో చూడాలి. ఏయే పాఠశాలలకు విస్తరించాలనే అంశంపై సర్వేను నిర్వహిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా భారత్ ఉన్నట్లుగానే ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న భోజనాన్ని సమకూరుస్తున్న పాఠశాలల్లో కన్నడ, ఉర్దూ, తమిళం, తెలుగు పాఠశాలలు ఉన్నాయి. హిందీ పాఠశాలను కూడా చేరిస్తే ఆశయం నెరవేరినట్లవుతుంది. భోజన పథకాన్ని 1-7 తరగతుల వరకు మాత్రమే అమలు చేస్తున్నప్పటికీ బేబీ సిట్టింగ్. కొన్ని పాఠశాలల్లో 8,9,10 తరగతులకు కూడా అమలు చేస్తున్నాం. ఇది ట్రస్ట్‌పై అదనపు భారమే అయినప్పటికీ మానవతా భావంతోనే కొనసాగిస్తున్నాము. పెరిగిన నిర్వహణ వ్యయం నేపథ్యంలో ఒక్కో విద్యార్థికి కేటాయిస్తున్న మొత్తాన్ని కనీసం 2.20 రూపాయలకు పెంచాలి. ఈ విషయమై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాము. లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల ఆకలి మంటల్ని చల్లార్చే మధ్యాహ్న భోజన పథకంలో లోపాల్ని సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలి. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షతన బోర్డు ఏర్పాటైతే మంచిది. వర్తూరు సమీపంలోని కాచమారనహళ్ళి గ్రామంలో కేవలం ఆరుగురు విద్యార్థులే ఉన్నారు. అయినప్పటికీ 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించి వారికి భోజనాన్ని సరఫరా చేస్తున్నాం. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల్లో మధ్యాహ్న భోజనంతో ఆనందం